నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
07.
3 జనవరి 2024
పేజీలు 8

## పోషకాహార గణాంకాలు

2021లో 74% కంటే ఎక్కువ మంది భారతీయులు పోషకాహారం తీసుకోలేకపోయారని ఐక్యరాజ్యసమితి ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ తన Regional Overview of Food Security and Nutrition 2023: Statistics reportలో పేర్కొంది. పాకిస్థాన్‌లో 82.2%, బంగ్లాదేశ్‌లో 66.1% ఉంది. పెరుగుతున్న ఆహార ఖర్చులు, వస్తున్న ఆదాయాలతో సరిపోలక, ఎక్కువ మంది ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందలేకపోతున్నారని నివేదిక వెల్లడించింది.

# అవార్డులు

### జావేద్ అక్తర్‌కు అవార్డు

- ప్రముఖ హిందీ కవి, గేయ రచయిత జావేద్ అక్తర్‌కు డా. సి. నారాయణ రెడ్డి-2023 జాతీయ అవార్డు జూలై 29న లభించింది. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు, ప్రశంసాపత్రం అందజేశారు.

### మోదీకి 'లోకమాన్య తిలక్'

- తిలక్ 103వ వర్ధంతి సందర్భంగా ఆగస్టు 1న ప్రధాని మోదీకి 'లోకమాన్య తిలక్' జాతీయ పురస్కారం అందించారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్నందుకు, పౌరుల్లో దేశభక్తిని పెంపొందించినందుకు తిలక్ స్మారక మందిర్ ట్రస్ట్ (హింద్ స్వరాజ్ సంఘ్) ఈ అవార్డును అందజేసింది.

గ్రీస్ పురస్కారం

- గ్రీస్ రెండో అత్యున్నత పౌర పురస్కారం 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ హానర్' ప్రధాని మోదీకి లభించింది. ఆ దేశ అధ్యక్షురాలు కాటెరీనా ఎన్ సకెల్లారోపౌలౌ ఈ అవార్డును ఆగస్టు 25న ప్రదానం చేశారు.

### సఖరోవ్ ప్రైజ్



- ఐరోపా సమాఖ్య (ఈయూ)కు చెందిన ప్రతిష్ఠాత్మక మానవ హక్కుల పురస్కారం 'సఖరోవ్ ప్రైజ్'ను ఇరానియన్ మహిళ మహ్సా అమిని (మరణానంతరం)కి అక్టోబర్ 20న ప్రకటించారు. హిజాబ్ సరిగా ధరించలేదని ఈమెను ఇరాన్ పోలీసులు మోరల్ పోలీసింగ్ పేరుతో అరెస్టు చేసి హింసించడంతో ఆమె 2022, సెప్టెంబర్ 16న పోలీస్ కస్టడీలో మరణించింది. ఈమె మృతితో ఇరాన్‌లో హిజాబ్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు చెలరేగాయి. ఆ ఆందోళనలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. ఈ అవార్డు కింద రూ.50 వేల యూరోల నగదును అందజేస్తారు.

### ఎర్త్ షాట్

- బ్రిటిష్ యువరాజు ప్రిన్స్ విలియం స్థాపించిన పర్యావరణ ఆస్కార్‌గా పిలిచే 'ఎర్త్ షాట్' అవార్డును నవంబర్ 7న ప్రకటించారు. మొత్తం 5 సంస్థలకు ఈ అవార్డు లభించింది. దీనిలో భారత్ నుంచి రెండు సంస్థలు ఉన్నాయి. అవి.. ఆహార వృథాను అరికట్టడానికి కృషి చేస్తున్న సైన్స్ ఫర్ సొసైటీ, ప్రపంచ వ్యాప్తంగా సుస్థిర వ్యవసాయాభివృద్ధికి పాటుపడుతున్న 'బూమిత్ర' సంస్థకు ఈ అవార్డులు లభించాయి. ఈ బహుమతి ద్వారా 10 లక్షల పౌండ్ల నగదు లభిస్తుంది.

### గ్రామీ అవార్డుకు నామినేట్

- భారతీయ అమెరికన్ జంట ఫాల్గుణి షా (ఫాలూ) రాసిన, ఆమె భర్త గౌరవ్ షా పాడిన మిల్లెట్స్‌పై పాట గ్రామీ అవార్డు బెస్ట్ గ్లోబల్ మ్యూజిక్ పెర్ఫామెన్స్ కేటగిరీలో నవంబర్ 10న నామినేట్ అయ్యింది. 2023ను మిల్లెట్స్ ఇయర్ (తృణధాన్యాల సంవత్సరం)గా ప్రకటించడంతో మిల్లెట్ల ప్రాధాన్యం, లాభాలను వివరిస్తూ వారు రూపొందించిన 'అబండెన్స్ ఇన్ మిల్లెట్స్' పాటను జూన్‌లో ప్రధాని మోదీ విడుదల చేశారు.

### బుకర్ ప్రైజ్

- బుకర్ ప్రైజ్-2023 ఐర్లాండ్ రచయిత పాల్ లించ్‌కు నవంబర్ 22న లభించింది. అతడు రాసిన 'ప్రాఫెట్ సాంగ్' పుస్తకానికి ఈ అవార్డు దక్కింది.

### మాధవ రాజ్‌కు అవార్డు

- యూఆర్ రావు శాటిలైట్ సెంటర్‌కు చెందిన డా. ఎస్ మాధవరాజ్‌కు గోవా ఇటీవల ప్రవేశపెట్టిన 'మనోహర్ పారికర్ యువ సైంటిస్ట్' అవార్డును డిసెంబర్ 13న ప్రదానం చేశారు. చంద్రయాన్-3 మిషన్‌కు సంబంధించి ఉపగ్రహ పథాన్ని రూపొందించినందుకు ఈ అవార్డు దక్కింది. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేశారు.

### ఇస్రోకు అవార్డు

- ఐస్‌లాండ్‌కు చెందిన 'లీఫ్ ఎరిక్సన్ లూనార్ ప్రైజ్-2023' ఇస్రోకు డిసెంబర్ 20న లభించింది. ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 ప్రయోగంలో తొలిసారి చంద్రుడి దక్షిణ ధ్రువం చేరినందుకు ఈ అవార్డు దక్కింది.




### కేంద్ర సాహిత్య అకాడమీ

- తెలుగు రచయిత టి.పతంజలి శాస్త్రి, తమిళ రచయిత రాజశేఖరన్ (దేవి భారతి), మలయాళ రచయిత ఇ.వి. రామకృష్ణన్ 2023 సాహిత్య అకాడమీ అవార్డులు లభించిన వారిలోఉన్నారు. 24 భాషల్లో జ్యూరీ సిఫారసు చేసిన అవార్డులను అకాడమీ ఎగ్జిక్యూటివ్ బోర్డు ఆమోదించింది. తొమ్మిది కవితా పుస్తకాలు, ఆరు నవలలు, ఐదు కథా సంకలనాలు, మూడు వ్యాసాలు, ఒక సాహిత్య అధ్యయనం అవార్డులు గెలుచుకున్నాయి.
- ఆంగ్ల భాషా విభాగంలో నీలం శరణ్ గౌర్ నవల 'రిక్వియమ్ ఇన్ రాగ జాన్కీ', హిందీ రచయిత సంజీవ్ నవల 'ముజే పెహచానో'కు అవార్డులు దక్కాయి. రాజశేఖరన్ 'నీర్ వాజి పాదుం 'అనే నవలకు, పతంజలి శాస్త్రి 'రామేశ్వరం కాకులు కథల సంపుటి'కి, రామకృష్ణన్ తన సాహిత్య అధ్యయనం 'మలయాళం నో వేలింటే దేశకాలకి, లక్ష్మీశ తోల్పాడి కన్నడలో రచించిన 'మహాభారత లియాషా దారయాత్రే 'అనే వ్యాస సంకలనానికి, బెంగాలీ రచయిత్రి స్వప్నమయ్ చక్రవర్తి నవల 'జలేర్ ఊపర్ పానీ' కి ఈ అవార్డులను అందుకోనున్నారు.
- డోగ్రీలో విజయ్‌వర్మ, గుజరాతీలో వినోద్ జోషి, కశ్మీరీలో మన్‌షుర్ బనిహాలి, ఒడియాలో అశుతోష్ పరిదా, సంస్కృతంలో అరుణ్ రంజన్ మిశ్రా వారి కవితా సంకలనాలకు అవార్డు పొందారు. ఈ అవార్డుతో పాటు రాగి ఫలకం, శాలువా, రూ.లక్ష ప్రైజ్ మనీ మార్చి 12, 2024న అందజేస్తారు.
- సాహిత్య అకాడమీ 1954, మార్చి 12న స్థాపించారు. ఇది కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని స్వయంప్రతిపత్తి సంస్థ. దీన్ని భారతీయ సాహిత్యాన్ని ప్రోత్సహించడానికి ఏర్పాటు చేశారు.

### క్రీడా అవార్డుల ప్రకటన

- బ్యాడ్మింటన్ క్రీడాకారులు సాత్విక్ సాయి రాజ్ రంకిరెడ్డి, చిరాగ్‌శెట్టిలకు ప్రతిష్ఠాత్మక ఖేల్‌రత్న అవార్డు, 26 మంది క్రీడాకారులకు అర్జున అవార్డులు ఇతర అవార్డులను క్రీడామంత్రిత్వ శాఖ ప్రకటించింది. జనవరి 9న రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్ము ఈ అవార్డులను ప్రదానం చేస్తారు.

**విజేతల జాబితా:** మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డు 2023: చిరాగ్‌శెట్టి, సాత్విక్ సాయి రాజ్ రంకిరెడ్డి (బ్యాడ్మింటన్).

**2023కి అర్జున అవార్డులు:** ఓజాస్ ప్రవీణ్ డియోటాలే (ఆర్చరీ), అదితి గోపీచంద్ స్వామి (ఆర్చరీ), మురళీ శ్రీశంకర్ (అథ్లెటిక్స్), పరుల్ చౌదరి (అథ్లెటిక్స్), మొహమ్మద్ హుసాముద్దీన్ (బాక్సింగ్), ఆర్. వైశాలి (చెస్), మహ్మద్ షమీ (క్రికెట్), అనూష్ అగర్వాల్ (ఈక్వెస్ట్రియన్), దివ్యకృతి సింగ్ (ఈక్వెస్ట్రియన్ డ్రెస్సేజ్), దీక్షా దగర్ (గోల్ఫ్), క్రిషన్ బహదూర్ పాఠక్ (హాకీ), సుశీల చాను (హాకీ), పవన్ కుమార్ (కబడ్డీ), రీతు నేగి (కబడ్డీ), నస్రీన్ (ఖోఖో), పింకీ (లాన్ బౌల్), ఐశ్వరీ ప్రతాప్ సింగ్ తోమర్ (షూటింగ్), ఈషా సింగ్ (షూటింగ్), హరీందర్ పాల్ సింగ్ సంధు (స్క్వాష్), ఐహికా ముఖర్జీ (టేబుల్ టెన్నిస్), సునీల్ కుమార్ (రెజ్లింగ్), ఆంటిమ్ (రెజ్లింగ్), నౌరెమ్ రోషిబినా దేవి (వుషు), శీతల్ దేవి ( పారా ఆర్చరీ), ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి (అంధుల క్రికెట్), ప్రాచీ యాదవ్ (పారా కనోయింగ్).

- **అత్యుత్తమ కోచ్‌లకు ద్రోణాచార్య అవార్డులు (రెగ్యులర్ కేటగిరీ):** లలిత్ కుమార్ (రెజ్లింగ్), ఆర్‌బి రమేష్ (చెస్), మహావీర్ ప్రసాద్ సైనీ (పారా అథ్లెటిక్స్), శివేంద్ర సింగ్ (హాకీ), గణేష్ ప్రభాకర్ దేవ్రుఖ్కర్ (మల్లఖంబ్).
- **ద్రోణాచార్య అవార్డు (జీవితకాల విభాగం):** జస్కీరత్ సింగ్ గ్రేవాల్ (గోల్ఫ్), ఇ. భాస్కరన్ (కబడ్డీ), జయంత కుమార్ పుషీలాల్ (టేబుల్ టెన్నిస్).
- **ధ్యాన్‌చంద్ జీవితకాల సాఫల్య పురస్కారం:** మంజుషా కన్వర్ (బ్యాడ్మింటన్), వినీత్ కుమార్ శర్మ (హాకీ), కవిత సెల్వరాజ్ (కబడ్డీ).
- **మౌలానా అబుల్ కలాం ఆజాద్ (MAKA) ట్రోఫీ 2023:** గురునానక్ దేవ్ విశ్వవిద్యాలయం, అమృత్‌సర్ (విజేత), లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ, పంజాబ్ (1వ రన్నరప్), కురుక్షేత్ర విశ్వవిద్యాలయం, కురుక్షేత్ర (2వ రన్నరప్)



### ఇందిరా గాంధీ శాంతి బహుమతి -2023

- ఉద్యమకారుడు అలీ అబు అవ్వాద్, పియానో వాద్యకారుడు డేనియల్ బారెన్‌బోయిమ్ ఇందిరా గాంధీ శాంతి బహుమతి గెలుచుకున్నారు
- ఇజ్రాయెల్, అరబ్ ప్రపంచంలోని యువత, ప్రజలను సంఘటితపరచడంలో చేసిన కృషికి, 2023 సంవత్సరానికి 'శాంతి, నిరాయుధీకరణ, అభివృద్ధికి' గాను ఇందిరా గాంధీ శాంతి బహుమతి విజేతలుగా ఎంపికయ్యారు. బారెన్‌బోయిమ్ అర్జెంటీనాలో జన్మించారు. ఈయన ప్రపంచ ప్రసిద్ధ క్లాసికల్ పియానిస్ట్. పశ్చిమాసియాలో సామరస్యాన్ని పెంపొందించడానికి సంగీతం ద్వారా ఆయన చేసిన కృషి ఎనలేనిది. అవ్వాద్ పాలస్తీనియన్ శాంతి కార్యకర్త. ఈయన పాలస్తీనా, ఇజ్రాయెల్ ప్రజలతో కలిసి శాంతియుత పరిష్కారం కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు.

# జాతీయం

2వ పేజీ తరువాయి

### గ్లోబల్ స్టేటస్ రిపోర్ట్ 2023

- ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) నివేదిక 'గ్లోబల్ స్టేటస్ రిపోర్ట్ ఆన్ రోడ్ సేఫ్టీ 2023' ప్రకారం 2010-2021 మధ్య ప్రపంచ వ్యాప్తంగా రోడ్డు ప్రమాద మరణాలు 5% తగ్గగా భారతదేశంలో ఈ మరణాల సంఖ్య 15% పెరిగింది. భారతదేశంలో మొత్తం రోడ్డు ప్రమాద మరణాల సంఖ్య 2010లో 1.34 లక్షల నుంచి 2021 నాటికి 1.54 లక్షలకు చేరుకుందని నివేదిక తెలిపింది.

### ట్రీ సెన్సస్‌కు ఏఐ వినియోగం

- నగర పచ్చదనాన్ని కాపాడేందుకు తొలి కృత్రిమ మేధ ఆధారిత 'ట్రీ సెన్సస్' (వృక్ష గణన) ఢిల్లీ నగరంలో నిర్వహించనున్నారు. గ్రీన్ ఢిల్లీ యాక్షన్ ప్లాన్ 2023-24 కింద కృత్రిమ మేధను ఉపయోగించి చెట్లను గుర్తించడం, ట్యాగింగ్ చేయడం చేస్తారు.

### జీఐ ట్యాగ్స్

- మేఘాలయకు చెందిన లకడాంగ్ పసుపునకు భౌగోళిక సూచిక (GI) ట్యాగ్ లభించింది. ఇది 6.8 నుంచి 7.5 శాతం వరకు కర్క్యుమిన్ కంటెంట్‌తో ప్రపంచంలోని ఉత్తమ పసుపు రకాల్లో ఒకటిగా పరిగణించబడుతుంది. సాధారణంగా, పసుపులో 2-4% కర్క్యుమిన్ ఉంటుంది. అయితే లకడాంగ్ పసుపులో ఇది 7-12% వరకు ఉంటుంది. ఇది ముదురు పసుపు రంగులో ఉంటుంది. దీన్ని ఎరువులు ఉపయోగించకుండా సేంద్రియ పద్ధతిలో పండిస్తారు. ఇది జైంతియా హిల్స్‌లోని లకడాంగ్ ప్రాంతంలో ప్రత్యేకంగా పండుతుంది. ఇందులో అధిక కర్క్యుమిన్ కంటెంట్ ఉంటుంది.




- **మేఘాలయ నుంచి ఇతర జీఐ ఉత్పత్తులు:** గారో దక్మండ (సంప్రదాయ దుస్తులు), ల్యా కుండలు, గారో చుబిట్చి (మద్య పానం) కూడా GI ట్యాగ్‌ను పొందాయి.

### భారత్‌లో పెరిగిన ఆర్థిక నేరాలు

- నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ఇటీవల విడుదల చేసిన డేటా ప్రకారం 2021, 2022 సంవత్సరాల్లో ఆర్థిక నేరాల్లో తీవ్ర పెరుగుదల ఉంది. 2022లో దాదాపు 1.93 లక్షల కేసులు నమోదయ్యాయి. 2021తో పోల్చితే 11 శాతం ఎక్కువ ఆర్థిక నేరాల్లో రాజస్థాన్ తొలి స్థానంలో ఉంది. ఇక్కడ అత్యధికంగా ఫోర్జరీకి సంబంధించిన కేసులు నమోదయ్యాయి. తెలంగాణ రెండో స్థానంలో ఉంది.

### పిల్లలను దత్తత తీసుకునే హక్కు

- స్వలింగ సంపర్కుల వివాహాలకు చట్టబద్ధత కల్పించాలని సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం అక్టోబర్ 17న తీర్పు చెబుతూ చట్టాలు చేయాల్సిన బాధ్యత శాసనసభదని, తాము ఆ విషయంలో జోక్యం చేసుకోలేమని తెలిపింది. అదే విధంగా స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ 1954 కిందకు స్వలింగ వివాహాలను చేర్చడం తమ పరిధిలో లేని విషయం అని వివాహ హక్కు అనేది ప్రాథమిక హక్కు కిందకు రాదని తీర్పు చెప్పారు. ఇక స్వలింగ జంటలు పిల్లలను దత్తత తీసుకునే హక్కు కలిగి ఉన్నారని తీర్పు చెప్పారు. మొత్తానికి ఈ కేసులో ఈ కేసులో 4 విడివిడి తీర్పులను సుప్రీం కోర్టు వెలువరించింది.

### గిన్నిస్‌లో అయోధ్య దీపోత్సవ్

- అయోధ్యలో దీపావళి ముందురోజు 'అయోధ్య దీపోత్సవ్' జరపడం ఆనవాయితీగా వస్తుంది. ఆ రాష్ట్ర ప్రభుత్వం జరిపే ఈ ఉత్సవంలో సరయూ నదీ తీరంలో దీపాలు సామూహికంగా వెలిగిస్తారు. ఈ ఏడాది 25 లక్షల దీపాలు వెలిగించి గతేడాది 15 లక్షల దీపాలు వెలిగించడం ద్వారా సాధించిన గిన్నిస్‌బుక్ రికార్డును తామే అధిగమించి కొత్త రికార్డును సృష్టించింది ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం.

### సిమ్లా వింటర్ కార్నివాల్

- హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా 'సిమ్లా వింటర్ కార్నివాల్'ను ప్రారంభించింది. పర్యాటకులను ఆకర్షించేందుకు డిసెంబర్ 25 నుంచి 12 రోజులు ఈ కార్నివాల్‌ను నిర్వహించనున్నారు. స్వయం సహాయక సంఘాలకు చెందిన 450 మంది మహిళలు ప్రదర్శించిన మహానటి (జానపద నృత్య) ప్రదర్శనతో కార్యక్రమం ప్రారంభమైంది.



### సీఏసీలో భారత్

- వివిధ రకాల ఆహార ఉత్పత్తుల అంతర్జాతీయ ప్రమాణాలు నిర్దేశించే సీఏసీ (కోడెక్స్ అలిమాంటేరియస్ కమిషన్)లో భారత్ డిసెంబర్ 2న ఎన్నికయ్యింది. సీఏసీ ఆహార భద్రత, నాణ్యతా ప్రమాణాల్ని నిర్దేశించే ఐక్యరాజ్య సమితికి చెందిన కమిషన్.

### గర్బా నృత్యం

- గుజరాత్‌కు చెందిన 'గర్బా' నృత్యం డిసెంబర్ 6న యునెస్కో సాంస్కృతిక వారసత్వ సంపద జాబితాలో చోటు సంపాదించింది.

### ఆసియా పసిఫిక్ రిపోర్ట్

- ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం (యూఎన్‌డీపీ) రూపొందించిన ఆసియా పసిఫిక్ హ్యూమన్ డెవలప్‌మెంట్ రిపోర్ట్-2024 నవంబర్ 6న విడుదల చేశారు. దీని ప్రకారం అధికాదాయం ఉన్నప్పటికీ సంపదలో అసమానతలు అధికంగా ఉన్న దేశాల సరసన భారత్ చేరింది. భారత్‌లో తలసరి ఆదాయం 2000-2022 మధ్య 442 డాలర్ల నుంచి 2,389 డాలర్లకు పెరిగింది. 2004 నుంచి 2019 మధ్య పేదరిక రేటు 40 శాతం నుంచి 10 శాతానికి తగ్గింది. కొన్ని రాష్ట్రాల్లో అట్టడుగు స్థాయి సంపాదనగల వారిలో పేదరికం తీవ్రంగా ఉంది. ఆదాయ అసమానతలు తారాస్థాయిలో ఉన్నాయని నివేదిక పేర్కొంది.